పద్మారావు ఎన్నికల సిత్రాలు

లేబర్ అడ్డా సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై ఇలా..

● నూతన దంపతులు.. ఓటు మరువద్దు

నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న పద్మారావు

గులాబీ బెలూన్లు ఎగురవేస్తూ విజయసంకేతం చూపుతున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి, మహిళలు

షాపు నిర్వాహకురాలికి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో పంపిణీ చేస్తూ ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

సంక్షేమం,అభివృద్ధికి పట్టం కట్టండి

- ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించిన పద్మారావుగౌడ్
- రాష్ట్రంలో అన్ని మతాలకు సముచిత గౌరవం
- తార్నాకలో విస్తృతంగా ప్రచారం
- వర్షాన్ని సైతం లెక్కచేయని గులాబీ శ్రేణులు



● ఇది ప్రజల మ్యానిఫెస్టో

లాలాపేట కమాన్ లోపల బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రచారం చేస్తున్న పద్మారావు

ఉస్మానియా యూనివర్సిటీ/అడ్డగుట్ట, నవంబర్ 23: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపి, సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయాలని డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ నియోజకవర్గ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు సాధించి వివిధ కీలక అభివృద్ధి పనులను పూర్తి చేశామని చెప్పారు. అన్ని మతాలను గౌరవించేతత్వం తోనే ప్రజల్లో అభిమానం ఉందని స్పష్టం చేశారు.

● డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డితో కలిసి తార్నాక డివిజన్‌లోని లాలాపేట, రామ్ థియేటర్, లేబర్ అడ్డా, భజన సమాజం, వివేకానంద విగ్రహం, విద్యామందిర్ స్కూల్, ఆర్యనగర్ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పద్మారావు మాట్లాడుతూ ప్రజలకు ఉపకరించే అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తు చేశారు.

● ఆసరా పెన్షన్ల మొత్తాన్ని దశల వారీగా పెంచేలా మేనిఫెస్టోలో పేర్కొన్న హామీతో ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని చెప్పారు.

● సీతాఫల్‌మండిలో జూనియర్, డిగ్రీ కళాశాలలను నెలకొల్పామని, వాటికి నూతన భవనాలను సైతం నిర్మిస్తున్నామని చెప్పారు.

● తుకారాంగేట్ ఆర్‌యూబీ నిర్మించామని పేర్కొన్నారు.

● సీతాఫల్‌మండి, అడ్డగుట్ట, లాలాపేటలో ప్రభుత్వ ఆసుపత్రులకు నూతన భవన నిర్మాణాన్ని ప్రారంభించామన్నారు. తార్నాకలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించడంతో పాటు లాలాపేటలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలని సూచిస్తున్న పద్మారావు

మీరే ఆదర్శం: వివేకానందుడి విగ్రహానికి పూలమాల వేస్తున్న పద్మారావు

మెట్టుగూడలో..

అభివృద్ధిని కాక్షించే బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేసి గెలిపించాలని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌కు మద్దతుగా బీఆర్ఎస్ మెట్టుగూడ ఇన్‌చార్జ్ కిశోర్‌గౌడ్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు మ్యానిఫెస్టోను అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అమలు కానీ హామీలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీశ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

ప్రచారంలో భాగంగా ప్రజలకు అభివాదం చేస్తున్న పద్మారావు

పద్మారావుకు హారతి ఇస్తున్న మహిళ, చిత్రంలో డిప్యూటీ మేయర్

బీఆర్ఎస్‌లోకి భారీగా వలసలు

అడ్డగుట్ట, నవంబర్ 23 : డిప్యూటీ స్పీకర్, బీఆర్ఎస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావును ముచ్చటగా మూడోసారి గెలిపించాలని కోరుతూ అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ గురువారం బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్, నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, పార్టీశ్రేణులతో కలిసి శాంతినగర్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నార్త్ లాలాగూడలోని సీ, డీ కాలనీ, ఇంద్రానగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ పాలననే ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్‌లు

అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన ముదిరాజ్‌లు కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి, బీఆర్ఎస్ యువనేత రామేశ్వర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు ముదిరాజ్‌లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన ముదిరాజ్‌లు

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు శ్రీ బచ్చు బాలశంకర్ తండ్రి బి. లింగయ్య, నివాసం: ఇం.నం. 20-65/1/2, విల్లా నం. 37 రిల్కాన్ మార్వెల్, కానాజీగూడ, తిరుమలగిరి, హైదరాబాద్ వారు మహమ్మద్ ఫైసల్ తండ్రి మహమ్మద్ యూనుస్ ఆడమ్‌జీ మరియు శ్రీ మహమ్మద్ అన్వర్ పన్వాలా తండ్రి మహమ్మద్ యూనుస్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు మరియు సికింద్రాబాద్, రామ్‌గోపాల్‌పేట్ వద్దగల 123.88 చ.గజాలలో 62 చ.గజాల విస్తీర్ణం భూమి నం. 288/B, MCH నం. 2-3-295 కలిగిన మొత్తం ఆవరణ యొక్క డాక్యుమెంట్ నం. 1178/2023 ప్రకారం రిజిస్టర్డ్ AGPA ద్వారా సదరు ఆస్తికి వారు యజమానులమని నా క్లయింట్‌కు తెలియజేసారు. ఎవరైనా వ్యక్తి (వ్యక్తులు) లేదా బ్యాంకులు లేదా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లకు ఏదైనా హక్కు, క్లెయిమ్, టైటిల్ లేదా ఏదైనా స్వభావంగల ప్రయోజనం ఉన్నట్లయితే ఈ ప్రచురణ తేదీ నుండి 10 రోజులలోగా సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవలెను. లేనిచో నా క్లయింట్ అమ్మక వ్యవహారం పూర్తి చేస్తారు మరియు ఆ తరువాత ఏవైనా అభ్యంతరాలు రద్దు చేసుకున్నట్లుగా భావించబడును మరియు పరిశీలించబడవు.

సం/- సులేమాన్ అహ్మద్
అడ్వకేట్
2-3-134, నల్లగుట్ట,
రామ్‌గోపాల్‌పేట్, సికింద్రాబాద్
ఫోన్: 8885643256

బీఏ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఏ (సీబీసీఎస్) మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 12 నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అం దుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కాచిగూడ: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సమస్యల పరిష్కరించేందుకు నేడు(శుక్రవారం)మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బర్కత్‌పుర డిపో మేనేజర్ ఎం.వేణుగోపాల్ అన్నారు. సమస్యలు , సందేహాలు ఉన్నా, సలహాలు తెలియజేయాలన్నా 900040 6069 ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.